# LAKIREDDY BALI REDDY COLLEGE OF ENGINEERING
## (Autonomous)
### (Accredited By NAAC and NBA, ISO 9001:2015 Certified Institution Affiliated to JNTUK)

## NSS UNIT

**Name of the Program : Career Guidance Program on Life Skills and Job Opportunities**
**Date of the Program :06-02-2020**
**No.of Students Participated: 680**
**Place: LBRCE Campus**
**Brief Report of the Program:**

LBRCE NSS Unit conducted a Career Guidance Program on “Life Skills and Job Opportunities”. This programme was planned in a way to bring in awareness among the students of the college about the career plans.Sri V.Ravindra Nath Babu, IPS, Superintendent of Police, Krishna Dist attended as Guest of Honour and addressed the students towards students career building and need of life skills in day to day life. He also emphasized the laws and issues related to police sector.Sri.Vasanta Krishna Prasad, M.L.A of Mylavaram Assembly Constituency attended as Chief Guest of the program and delivered an expert lecture on career enrichment and goal setting.
Sri.G.Srinivasa Reddy, President,Dr.K.Appa Rao,Principal,Sri.K.Timma Reddy , Infra Director and central discipline team of LBRCE were also attended. The volunteers along with Dr.P.Ashok Reddy,Programme Officer, NSS Unit, LBRCE, and a few faculties attended this programme.

**Snapshots of the program**











Vasanta Krishna Prasad, M.L.A of Mylavaram Dr.K.Appa Rao addressing the gathering
Advising the students.

**Press Reports of the program**

## ఎస్పీ ఎం.రవీంద్రనాథ్‌బాబు

మైలవరం(జి.కొండూరు): దిశ చట్టంతో మహిళలకు న్యాయం సాధ్యమని ఎస్పీ ఎం.రవీంద్రనాథ్‌బాబు తెలిపారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో బీ టెక్ విద్యార్థులకు ఐసీసీ, ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో కెరీర్ పర్‌స్పెక్టివ్స్ అండ్ క్రైమ్ ఎగైనిస్ట్ విమెన్ అనే అంశంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా నేరస్తులకు 21 రోజుల్లో శిక్ష పడేలా ఏపీ ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకొచ్చిందని వివరించారు. సామాజిక మాధ్యమాలపై అప్రమత్తంగా ఉండాలని సమాజంలో ప్రతి చోట మహిళలకు గౌరవం ఇవ్వాలని సూచించారు. సినిమాలు, సోషల్ మీడియా ప్రభావం వలన మహిళలను అగౌరవ పరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఫ్రెండ్లీ పోలీస్‌కు సహకరించాలని కోరారు. ఆపదలో ఉన్నపుడు 100, 112లకు కాల్ చేయాలని సూచించారు.

**అబ్దుల్ కలామ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి**

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ స్ఫూర్తితో నేటి యువత రాష్ట్రానికి , దేశానికి కీర్తిప్రతిష్ఠలు తీసుకురావలని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. కళాశాల యాజమాన్య



ఎస్పీ రవీంద్రనాథ్‌బాబును సత్కరిస్తున్న ఎమ్మెల్యే వసంత, కళాశాల కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ అప్పారావు

సభ్యులైన లకిరెడ్డి బాలిరెడ్డి, డాక్టర్ హనిమిరెడ్డి, జయప్రకాష్‌రెడ్డి మైలవరం ప్రాంతానికి ఉపయోగపడుతూ ఇటువంటి ఉన్నతమైన కళాశాలను ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని చెప్పారు. కార్యక్రమంలో నూజివీడు డీఎస్పీ బి.శ్రీనివాసులు, మైలవరం సీఐ పి.శ్రీను, ఎస్ఐ ఈశ్వరరావు, కళాశాల అధ్యక్షుడు జి.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే హరినాధరెడ్డి, ఐసీసీ ఇన్‌చార్జి డాక్టర్ బీ సామ్రాజ్యలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ పి.అశోక్‌రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎస్పీలను కళాశాల యాజమాన్యం సత్కరించారు.

**సమాజంపై అవగాహన పెంచుకోవాలి**

జి.కొండూరు: విద్యార్థి దశ నుంచి చదువుతో

# చదువుతో పాటు సంస్కారం నేర్చుకోవాలి: ఎస్పీ

**మైలవరం, న్యూస్‌టుడే:** విద్యార్థులు చదువుతో పాటు సంస్కారం నేర్చుకోవాలని జిల్లా ఎస్పీ ఎం. రవీంద్రనాథ్‌బాబు పేర్కొన్నారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం మహిళలపై అకృత్యాల వ్యతిరేక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సంస్కారాన్ని, సేవాభావాన్ని పెంచుకోవాలన్నారు. యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని సూచించారు. సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మహిళల పట్ల గౌరవభావంతో మెలగాలని సూచించారు. సినిమాలు, సామాజిక మాధ్యమాల ప్రభావంతో మహిళలకు అవమానాలు ఎదురవుతున్నాయని, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలు చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలని,



మాట్లాడుతున్న ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు, వేదికపై ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు సహకరించాలని కోరారు. ఆపద సమయాల్లో డయల్ 100, 112 నెంబర్లకు ఫోన్ చేస్తే తక్షణ సాయం అందుతుందని వివరించారు. దిశ చట్టంతో మహిళలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. 21 రోజుల్లోనే నిందితులకు శిక్ష పడేలా ప్రభుత్వం దిశ చట్టం తెచ్చినట్లు వివరించారు. విద్యార్థులు దుర అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. శాసనసభ్యుడు వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ యువత అబ్దుల్ కలాం వంటి గొప్ప వ్యక్తుల్ని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. అవకాశాలను అందిపుచ్చుకుని ఉద్యోగాల్లో స్థిరపడాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు జి.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ కె.అప్పారావు, నూజివీడు డీఎస్పీ బి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**(Dr.P. ASHOK REDDY)**
**NSS Program Officer**

**(Dr.K.APPA RAO)**
**Principal**